నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 30, నవంబర్ 2023 8 పేజీలు



## నిర్భయంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ 8లో...

# పోలింగ్‌కు సర్వం సిద్ధం



- వాహనాలకు జీపీఎస్
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా
- జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు
- 5772 మంది పోలింగ్ సిబ్బంది నియామకం

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నేడు పోలింగ్ నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా ఉంచారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ఏర్పాటు చేశారు. జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి పటిష్టంగా ఎన్నికల నిర్వహణకు భద్రతను కల్పించినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. హుజూర్‌నగర్‌కు 29 రూట్లు ఏర్పాటు చేసి 269 వాహనాల్లో పోలింగ్ మెటీరియల్, సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. కోదాడ నియోజకవర్గంలో 25 రూట్లు ఏర్పాటు చేసి 277 వాహనాల్లో మెటీరియల్, సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

వివరాలు 8 లో..



## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



4లో...

ఎన్నికల పోలీస్ పర్యవేక్షకులు వినయ్‌ఖన్నా, డిఎస్‌పి వెంకటగిరి

**మిర్యాలగూడ,నవంబర్ 29 ప్రభాతవార్త:** శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 30న ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియను ప్రశాంతవాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు పోలీస్‌శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని ఎన్నికల పోలీస్ పర్యవేక్షకులు వినయ్‌ఖన్నా,డివిజనల్ పోలీస్‌అధికారి పి.వెంకటగిరిలు తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని 263 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు గాను 6 కంపెనీల కేంద్ర సాయుధబలగాలు, 720మంది సిబ్బందితో పాటు 387 మంది సివిల్ పోలీస్‌లు బందోబస్తు విధుల్లో పాల్గొనున్నట్లు తెలిపారు.

## పోలింగ్ బూత్‌లలో సెల్‌ఫోన్ అనుమతి



5లో...

జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త** గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఓటు వేసే ఓటర్లకు పోలింగ్ బూత్‌లలోకి సెల్‌ఫోన్ అనుమతి ఉండదని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,అదనపు ఎస్‌పి నాగేశ్వరరావులు అన్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ గోదాంలో అసెంబ్లీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద పోలీస్,పారా మిలటరీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలసంఘం నిర్ధేశించిన



## శాసన సభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

చిట్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త:

చిట్యాల మండలంలోని గ్రామాలలో రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణకు గాను ఏర్పాట్లను ఎన్నికల అధికారులు బుధవారం నాటికి పూర్తి చేశారు. చిట్యాల మండల వ్యాప్తంగా 46831 మంది ఓటర్లను తమ ఓటు హక్కును గురువారం జరగనున్న ఎన్నికల్లో వినియోగించుకోనున్నారు. వీరిలో 23358 మంది పురుషులు ఓటర్లుండగా 23473 మంది మహిళ ఓటర్లున్నారు. చిట్యాల మున్సిపాలిటీతో పాటుగా మండలంలోని 18 గ్రామ పంచాయతీలో మొత్తంగా 52 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, నేరడ, గుండ్రాంపల్లి గ్రామాలను తీవ్ర సమస్యాత్మకంగా గ్రామాలుగా గుర్తించగా,నేరడ, చిన్నకాపర్తి, ఎలికట్టే, వట్టిమర్తి తాళ్ళవెల్లెంలను సమస్యాత్మక గ్రామాలుగా అధికారులు గుర్తించారు. ఇందుకుగాను ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఆ గ్రామాలలో పోలీసులు తగిన బంధోబస్తును ఏర్పాటు చేశారు. ఇప్పటికే గ్రామాలలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాలలో మద్యం అమ్మకాలను చేపట్టే బెల్ట్ షాపులను మూసి వేయించారు.

## చికిత్స పొందుతూ బాలుడు మృతి

చిట్యాల రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త:



చికిత్స పొందుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందిన ఘటన చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎలికట్టె గ్రామానికి చెందిన పెరిక సుధాకర్‌కు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు పెరిక వినయ్ కుమార్ స్థానిక జెడ్పిఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు తున్నారు. పాఠశాలకు వెళ్లడం, చదవడం ఇష్టం లేక తల్లిదండ్రులకు చెప్పలేక ఇబ్బందిపడుతూ ఈనెల 19న ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమి సంహారక మందు తాగి వినయ్ కుమార్ ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అనంతరం తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో వారు వెంటనే చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ వినయ్ కుమార్ (15) బుధవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఇ. రవి తెలిపారు.

## కోదాడలో ఎన్నికలకు సర్వం సిద్ధం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



కోదాడ అసెంబ్లీకి గురువారం జరగనున్న పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ తెలిపారు. గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలకు, ఈవీఎంలను తరలించినట్లు ఆయన చెప్పారు. కోదాడ నియోజకవర్గంలో 290 పోలింగ్ స్టేషన్‌లు ఉండగా 2,37,289 మొత్తం ఓటర్లు తమ ఓటును వినియోగించుకోనున్నారు. వీరిలో 1,16,257 పురుషులు, 1,21,017 మంది స్త్రీలు ఉండగా 15 మంది ఇతరులు ఉన్నట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో 34 మంది అభ్యర్థులు ఎమ్మెల్యే బరిలో ఉన్నారు. కాగా 25 రూట్‌లలో 1500 మంది సెక్టోరియల్ అధికారులు 60 వాహనాలలో పోలింగ్ స్టేషన్‌లకు తరలి వెళ్లారు. వీవీ ప్యాడ్‌లు, ఈవీఎంలను అందజేసి కట్టుదిట్టమైన భద్రత చర్యల నడుమ పోలింగ్ బూత్‌లకు పంపించారు.

## కంప చెట్ల తొలగింపుకు డిమాండ్

నడిగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులకు ఇరువైపులా గుబురుగా కంపచెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షాలకు కంపచెట్లు గుబురుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బృందావనపురం, వేణుగోపాలపురం, కరివిరాల, చెన్నకేశవాపురం, నారాయణపురం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాలకు వెళ్లే రహదారులకు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా పెరిగాయి. మూలతిరుగుళ్ల వద్ద ఎదురుగా వచ్చే వాహనం కనిపించక ఢీకొట్టుకునే పరిస్థితులు నెలకొంటున్నాయి. నిత్యం ఆయా గ్రామాలకు అధిక సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. గుబురుగా పెరిగిన కంపచెట్లతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇరుకు రహదారులకు తోడు కంపచెట్లు గుబురుగా ఉండడంతో ప్రయాణానికి ఇబ్బందిగా మారినందున అధికారులు స్పందించి తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మండలంలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు

నడిగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త

మండలంలో నేడు ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని 15 గ్రామపంచాయితీలలో 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రానికి ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి వాహనాల్లో సిబ్బంది కేంద్రాలకు పటిష్ట బందోబస్తు మధ్య చేరుకున్నారు. అధికారులు పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌకర్యాలను కల్పించారు. పోలింగ్ సిబ్బంది, ఓటర్లు ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మండలంలో 23,989 మంది ఓటర్లు ఉన్నారు. నేడు జరిగే పోలింగ్‌లో వారు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగియనుంది.

## పోలింగ్ కేంద్రాలకు చేరిన సామాగ్రి

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండలంలో పోలింగ్ కేంద్రాలకు ఎలక్షన్ నిర్వహణ సామాగ్రి బుధవారం సాయంత్రం కేంద్రలకు చేరుకున్నాయి. మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్‌లకు సిబ్బంది ఎలక్షన్ ఈవిఎంలు పొందుపరిచినట్లు తహ సిల్దార్ ఆంజనేయులు తెలిపారు. నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చూస్తున్నట్లు చెప్పారు. ఓటర్లకు కూడా అసౌకర్యానికి గురి కాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసామని అన్నారు.

## దర్గాలో ప్రత్యేక పూజలు

భువనగిరి ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలోని ప్రఖ్యాత జామేలా బాహర్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా సిరా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి కోలన్ ప్రవీణ్ రెడ్డి, అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి, చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డిలు ఉత్సవ కమిటీ పెద్దలు మొహమ్మద్ మాజహర్ పాషా, అసిఫ్ మొహమ్మద్ సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజర్, ఆరిఫ్, అక్రమ్, అబ్బుల్లా, ముజీబ్, సమీర్, హబీబ్, అఖిల్, రిజ్వాన్, వల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవా లయంలో బుధవారం మన్నె కృష్ణారెడ్డి-లాస్యశ్రీరెడ్డిలు అయ ్యప్ప భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప మాలాధారణ చేసిన భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, కాసోజు గోవర్ధన్‌చారి, బొజ్జ రాజు తదితరులున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త




ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వచ్చి వినియోగించుకోవాలని కోరుతూ ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మంజుల, చైర్మన్ కెవిబి.కృష్ణారావు, సమన్వయ కర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం

బీబీనగర్, నవంబర్ 29 ప్రభాతవార్త



108 అంబులెన్స్ సర్వీసులో వలస కార్మికురాలు ప్రసవించినట్లు అంబు లెన్స్ సిబ్బంది తెలిపారు. బీబీనగర్ మండల కేంద్రంలో నివాసముంటున్న వలస కార్మికురాలు జస్మిత ప్రసవ వేదనతో బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుంది. ఆరోగ్య సిబ్బంది భువనగిరి ఏరియా ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. ఈ మేరకు 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆస్పత్రికి వెళ్తున్న సమయంలో ప్రసవించింది. తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు ఈఎంటి మాధవి, పైలెట్ తాళ్లపల్లి నాగరాజులు తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి కమీషనర్ ప్రభాకర్‌రెడ్డి

నాగార్జునసాగర్, నవంబర్ 29, ప్రభాతవార్త:



నందికొండ మున్సిపాలిటీలో హిల్ కాలనీ పైలాన్ కాలనీలో 14 పోలింగ్ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమీషనర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నందికొండ మున్సిపాలిటీలో 13,011 ఓటర్లు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటర్లకు వికలాంగులకు వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# సర్వేల సయ్యాటలు

## ఇరు పార్టీల గెలుపుతో దాగుడుమూతలు
## వాట్సాప్‌లలో వైరల్ అవుతున్న వైనం
## ప్రభుత్వాన్ని ఫామ్ చేసేది కాంగ్రెస్? బిఆర్ఎస్?
## ఎవరికి వారే అనుకూలంగా సర్వేలు
## ప్రజా తీర్పు ఎటువైపు
## డిసెంబర్ 3 వరకు వేచి చూడాల్సిందే

***నాగారం 29 ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్రంలో నేడు జరిగే శాసనసభ ఎన్నికలపై సర్వేలు సయ్యాటలాడుతూ రెండు ప్రధాన పార్టీల గెలుపు ఓటమిలతో దాగుడుమూతలు ఆడుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎవరికి వారే 70 నుండి 80 సీట్లు గెలుస్తామని ప్రభుత్వాన్ని ఫామ్ చేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నాయని మేధావి వర్గం ఆరోపిస్తుంది. సర్వేలు ఏ పార్టీకి అనుకూలంగా ఉంటే ఆ పార్టీ వాళ్లు వాట్సాప్ గ్రూప్‌లలో తెగ వైరల్ చేస్తున్నారని ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలు ఏ సర్వే నిజమో ఏ సర్వే అబద్ధమో తెలియక అయోమయ స్థితిలో ఉన్నారని అన్నారు. రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలతో సర్వేలు చేయించుకొని ప్రజలలో తమపై ఉన్న వ్యతిరేకతను తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీకి ఓటు వేసి తమ తీర్పును వెలువడించనున్నారని డిసెంబర్ 3వ తేది వరకు వేచి చూడాల్సిందేనని మేధావి వర్గం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. చివరికి ప్రభుత్వాన్ని నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీనా లేక బిఆర్ఎస్ పార్టీనా ప్రజల చేతుల్లోనే ఉందని అంటున్నారు. గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిన ప్రజలు తెలంగాణ వచ్చాక మూడోసారి మార్పులు కోరుకుంటుకున్నారని అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానికుడైన మందుల సామెల్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలుపుతున్నారని తుంగతుర్తి నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు. ఇన్ని రాజకీయ నాటకీయ పరిణామాల మధ్య చివరికి గెలుపు ప్రజలదేనని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

***మిర్యాలగూడ రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త***

మిర్యాలగూడ మండలంలోని 65 పోలింగ్ కేంద్రాల్లో ఈనెల 30న జరిగే సాదారణ ఎన్నికలకు ఓటుహక్కు వినియోగించుకునే ఓటర్ల అందరికి కనీస మౌళిక సదుపాయాలతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. బుధవారం స్థానికంగా అమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ నూతన మార్గదర్శకాల మేరకు ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చి పోలింగ్ శాతాన్ని పెంచేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా మహిళా, దివ్యాంగుల, యువతకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని ఉట్లపల్లిలోని 167,169, చింతపల్లిలోని 159 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా మహిళలకు కొరకు,దివ్యాంగుల, యువత కొరకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను



ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అల్పాహారం, భోజన వసతి కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# మాక్ పోలింగ్ తర్వాతే ఆసలు పోలింగ్ !

***చిట్యాలరూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త:***

పోలింగ్ రోజున తెల్లవారుజామున 5.30 గంటలకు ప్రతిపోలింగ్ కేంద్రంలో నమూనా పోలింగ్ నిర్వహిస్తారు. సమయానికి కనీసం ఇద్దరు ఏజెంట్లు అందుబాటులో ఉండాలి. మొదట సంబంధిత పోలింగ్ అధికారి సియు (కంట్రోల్ యూనిట్)లో ఎలాంటి సంఖ్య లేకుండా సున్నా చేస్తారు. తరువాత పోలింగ్ కేంద్రంలో ఉండే ఏజెంట్ల ద్వారా 50ఓట్ల వేయిస్తారు. వారి ఎదుటే వేసిన ఓట్లు ఎన్ని? ఎన్ని ఏ గుర్తుకు వేశారనే విషయాలను స్పష్టం చేస్తారు. తరువాత వాటిని క్లియర్ చేసి అసలు పోలింగ్ ప్రారంభిస్తారు. ఒకవేళ ఏజెంట్‌లు సమయానికి రాకపోతే ఉన్నతాధికారులు ఆదేశాలతో పోలింగ్ ప్రారంభిస్తారు.

# కృష్ణయ్య మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం

***పెన్‌పహాడ్, నవంబర్ 29, ప్రభాతవార్త:***



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన రైతు మామిడి కృష్ణయ్య మంగళవారం విద్యుత్‌షాక్ కు గురై మృతి చెందగా బుధవారం మాజీ మార్కెట్ చైర్మన్ తూముల బుజంగరావు, మాజీ జెడ్‌పీటీసీ పిన్నని కోటేశ్వరరావు కృష్ణయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాడ సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూకూరి అంజయ్య, జూకూరి గాంధీ, దాచేపల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

***తిరుమలగిరి 29 ప్రభాతవార్త***



మండలంలోని తొండ గ్రామంలో సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లంల నాగయ్య ఆధ్వర్యంలో బిజెపి, బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో బుధవారం భారీగా చేరికలు జరిగాయి. చేరిన వారిలో బాష్పాల మహేందర్, వేల్పుల వెంకటయ్య, ఎల్లంల సోమయ్య, ఈరెంటి నాగయ్య, ఈరెంటి రాములు, ఎల్లంల నరేష్, ఎర్రగట్టు నరేష్, గాడిదల ఎంకన్న, ఎల్లంల మధు, సారికొల్ల మధు, గొలుసుల అయోధ్య, పురుగుజా వెంకన్న, పురుగుజ్జ ఉప్పలయ్య, ముద్రబోయిన వెంకటయ్య, గొడుసు సోమేష్, వేల్పుల నర్సయ్య, వేల్పుల సోమన్న, నీరటి నర్సయ్య, బొల్లి వీరసోములు, మొరిగాడుదుల మధు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# మోడల్‌గా తీర్చిదిద్దిన పోలింగ్ కేంద్రం

***తిరుమలగిరి 29 ప్రభాతవార్త***



నేడు జరగనున్న పోలింగ్‌లో తిరుమలగిరి మండలంలోని ప్రాథమిక పాఠశాలలో మోడల్ పోలింగ్ కేంద్రంగా బెలూన్లతో అందంగా అలంకరించారు. మండలంలో 40 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఈ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా అధికారులు అలంకరించారు.

# నేడు వేతనంతో కూడిన సెలవు

***భువనగిరి ప్రభాతవార్త:***

అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని కార్మిక శాఖ ద్వారా జారీ కాబడిన జీఓఆర్‌టీ నెం.594, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో గల అన్ని కర్మాగారములు, దుకాణములు, వాణిజ్య సంస్థలలో పనిచేయు కార్మికులకు గురువారం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని నల్గొండ ఉపకార్మిక కమీషనర్ ఎం.రాజేంద్రప్రసాద్ తెలిపారు. అందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

# ప్రదీప్ మృతికి ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

***చిట్యాల రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త:***



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన చొల్లేటి యాదయ్య కుమారుడు చొల్లేటి ప్రదీప్ కుమార్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కామినేని ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ రుద్రారావు, బిక్షపతి, బిఆర్ఎస్‌నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, ఉప్పరబోయిన స్వామి, లింగయ్య తదితరులు ఉన్నారు.

# ఛాలెంజ్, టెండర్ ఓటు తెలుసా...?

***చిట్యాల రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త:***



ఛాలెంజ్ ఓటు ...టెండర్ ఓటు అనే పదాలను ఎన్నికల్లో వింటుంటాం.. అయితే పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళేసరికి ఓటరు జాబితాలో మీ పేరు లేకపోయినట్లయితే ఓటు గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు చూపించి సెక్షన్ 49ఏ కింద ఛాలెంజ్ ఓటును అడిగి వినియోగించుకునే అవకాశం ఉంది. ఒక వేళ పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళేటప్పుడు పోలైన మొత్తం ఓట్లలో 14శాతం టెండర్ ఓట్లు ఉంటే సదరు పోలింగ్ కేంద్రంలో రీపోలింగ్ నిర్వహిస్తారు. అయితే పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమీషన్‌కు నివేదిస్తారు. వారిసూచన ప్రకారం ముందుకు వెళ్తారు.

# సీసీ టివి నిఘాలో ఎన్నికల సామాగ్రి స్ట్రాంగ్ రూమ్స్

## ఆర్మీ సిబ్బందితో బందోబస్తు

**సూర్యాపేటక్రైం, నవంబర్ 29, ప్రభాతవార్త:** ఎన్నికల ముగిసిన తర్వాత ఎన్నికల సామాగ్రిని భద్రపరచనున్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను ఎస్పీ రాహుల్‌హెగ్డే మంగళవారం పరిశీలించారు. ఆర్మి సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. పూర్తి బారికేట్‌లు ఏర్పాటు చేశాం అన్నారు. లైటింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. ఎస్పీ వెంట డీఎస్‌పీ నాగభూషణ, ఆర్ఐ నారాయణరాజు, భద్రతా సిబ్బంది ఎలక్ట్రికల్ సిబ్బంది ఉన్నారు.



# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

## ఎన్నికల పోలీస్ పర్యవేక్షకులు వినయ్‌ఖన్నా, డిఎస్‌పి వెంకటగిరి

**మిర్యాలగూడ,నవంబర్ 29 ప్రభాతవార్త**

శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 30న ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియను ప్రశాంతవాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు పోలీస్‌శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని ఎన్నికల పోలీస్ పర్యవేక్షకులు వినయ్‌ఖన్నా,డివిజనల్ పోలీస్‌అధికారి పి.వెంకటగిరిలు తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని 263 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు గాను 6 కంపెనీల కేంద్ర సాయుధబలగాలు, 720మంది సిబ్బందితో పాటు 387 మంది సివిల్ పోలీస్‌లు బందోబస్తు విధుల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. వీరితో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్‌రియాక్షన్ టీమ్‌లను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని 32 రూట్లుగా విభజించి వైర్లెస్‌సెట్‌లతో పోలింగ్ ప్రక్రియ ముగింసేంత వరకు అర్మర్ బలగాల గస్తీతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఎలాంటి ప్రచారాలు నిర్వహించవద్దని, 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరగరాదని, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి ఎన్నికల నిర్వహణకు రాజకీయపార్టీలు, అభ్యర్థులు సహకరించాలన్నారు. ఓటర్లను అకట్టుకునేందుకు డబ్బు, మద్యంతో పాటు ఇతర బహుమతులు పంపిణీ చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, స్థానికంగా ఓట్లు లేని వారు, ఇతర ప్రాంతాల వారు వారి స్వగ్రామాలకు తరలివెళ్లాలన్నారు. వారి వెంట సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణలున్నారు.

**ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు: ఎన్నికల రిటర్నింగ్ అధికారి చెన్నయ్య**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని 263 పోలింగ్ కేంద్రాల్లో నేడు(గురువారం) జరగనున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు మిర్యాలగూడ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.చెన్నయ్య తెలిపారు. బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 263 పోలింగ్ కేంద్రాల్లో 2,31,391 మంది తమ ఓటుహక్కును వినియోగించుకుంటారని, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్సర్వర్ల పర్యవేక్షణతో ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని పరిశీలించనున్నట్లు తెలిపారు.









# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల సందర్శన

**నల్లగొండ/నకిరేకల్/హాలియా, నవంబర్ 29, ప్రభాతవార్త**

నల్లగొండ పట్టణంలోని నాగార్జున జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలక్టర్ ఆర్.వి.కర్ణన్, రిటర్నింగ్ అధికారి రవిలు సందర్శించి పరిశీలించారు. నకిరేకల్‌లో...నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిఆర్‌సి సెంటర్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్‌ను జిల్లా ఎస్.పి.అపూర్వరావుతో కలిసి సందర్శించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్,రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంతకేశవ్, పోలీస్ అబ్జర్వర్ విజయ్‌సింగ్‌మీనా, జనరల్



అబ్జర్వర్ కె.బాలసుబ్రహ్మణ్యంలు పరిశీలించారు. హాలియాలో...హలియా అనుముల ఐటిఐ,డిఆర్‌ఎస్‌సెంటర్‌లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి పోలింగ్ మెటీరియల్ పంపిణీని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్, రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్,అర్.వి.కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

నవంబర్ 30 తేదీన జరుగనున్న శాసనసభ సాధారణ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు.బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్ జిల్లాలోని దేవరకొండ,నాగార్జున సాగర్,మిర్యాలగూడ,దేవరకొండ,నల్గొండ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న పనుల గురించి డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్‌సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరుగనున్న పోలింగ్‌కు డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్‌లలో ఈవియంలు,పోలింగ్ మెటీరియల్ పంపిణీ నిర్వహిస్తున్నట్లు,పోలీస్,సెక్టార్ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సాధారణ ఎన్నికల నిర్వహణపై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీచేశారు.ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 30న ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి,ఓటర్‌లు తమఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి చేయడం జరుగుతుందని ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది అధికారులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు,5గురికి మించి గుమికూడవద్దని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ప్రతిక్షణం అధికారులకు దిశానిర్దేశం చేస్తూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. రేపు(నవంబర్ 30న) జరగబోయే ఎన్నికలకు జిల్లాలో అన్నివిధాల సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సాధారణ పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం, పోలీస్ పరిశీలకులు విజయ్‌సింగ్ మీనా, ఎస్.పి.అపూర్వరావు, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు హేమంత్ కేశవ్‌పాటిల్, జె.శ్రీనివాస్,చెన్నయ్య,శ్రీరాములు, రవి ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

# పోలింగ్‌కు రంగం సిద్ధం

## జోరుగా కొనసాగిన ఎన్నికల సామాగ్రి పంపిణి





**దేవరకొండ,29నవంబర్,ప్రభాతవార్త:**

దేవరకొండలో అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా 28వరకు రాజకీయ పార్టీలు వాడివేడి ప్రచారాల పర్వం నడవగా, బుధవారం ఎన్నికల సిబ్బంది పర్వం జోరుగా కొనసాగింది. పోలింగ్‌కు ఎన్నికల సిబ్బంది అందుకు సిద్ధమయ్యారు.ఈ క్రమంలో ఎన్నికల సామాగ్రిని తమ వెంట తీసుకొని కేంద్రాలకు వెళ్లారు. పట్టణంలోని డిండి రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రికి సంబందించిన వివరాలతో కూడిన మొత్తం ఏర్పాటు చేశారు. దేవరకొండ నియోజకవర్గం ఎన్నికల అధికారి శ్రీరాములు దగ్గరుండి పర్యవేక్షించి అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన నియోజకవర్గానికి సంబందించిన పోలింగ్ ప్రక్రియలో పాల్గొని సిబ్బందికి అవసరైన మెటీరియల్‌తో పాటు ఈవిఎం పెట్టెలను అందజేశారు.అధికారులు ఇక్కడికి వచ్చి తమకు కేటాయించిన ఈవిఎం ,వివిప్యాట్, ఇంక్, రిజిస్టర్లు, బ్యాలెట్ పేపర్లు, ఓటరు లిస్ట్ పోలింగ్ సందర్భంగా గోపత్య కోసం వాడే ఇతర సామాగ్రిని తీసుకువెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా31 రూట్లు,18 మిని బస్సులు , 25 ఆర్టీసి బస్సులు,36తుఫానులు, 160 వెబ్ కాస్టింగ్ ,1428 సిబ్బంది పాల్గొనగా, 310 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశారు. నేడు ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు పోలింగ్ జరుగనుంది.ఈ పోలింగ్‌కు భారీ ఎత్తున పోలీస్ భద్రత కల్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 2,51,622మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు తెలిపారు.

# ఓటర్ గుర్తింపు కార్డు లేదా

## ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**



నేడు తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికలలో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫోటో ఓటర్ గుర్తింపుకార్డ్(ఎపిక్‌కార్డ్) కలిగి ఉండాలని,లేదా ప్రత్యామ్నయంగా కింద తెలిపిన 12 రకాలలో ఎదైనా గుర్తింపు కార్డులు కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. ప్రత్యామ్నాయ ఫొటో ధ్రువీకరణ పత్రాలు,'ఆధార్ కార్డ్,'ఉపాధిహామీ జాబ్‌కార్డు, బ్యాంకు/తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్ గానీ కేంద్ర కార్మికశాఖ పథకం కింద జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు గానీ, డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాన్‌కార్డ్, 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్, ఇండియా (ఆర్జీఐ).. నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్పీఆర్)కిందజారీ చేసిన స్మార్ట్‌కార్డు' భారతీయ పాస్‌పోర్ట్' ఫొటోగల పెన్షన్ పత్రాలు' కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు/పీఎసూలు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగగుర్తింపు కార్డులుగానీ, ఎంపీలు/ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు గానీ, కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజెబిలిటీ గుర్తింపు కార్డు (యూడీఐడీ)ను చూపించాలన్నారు.

# పోలింగ్ బూత్‌లలో సెల్‌ఫోన్ అనుమతి లేదు

### జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త**

గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఓటు వేసే ఓటర్లకు పోలింగ్ బూత్‌లలోకి సెల్‌ఫోన్ అనుమతి ఉండదని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,అదనపు ఎస్‌పి నాగేశ్వరరావులు అన్నారు.బుధవారం వ్యవసాయ మార్కెట్ గోదాంలో అసెంబ్లీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద పోలీస్,పారా మిలటరీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలసంఘం నిర్దేశించిన విధంగా పోలీస్ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు.ఎన్నికల వేళ ఎన్నికల సామాగ్రికి,ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ ్బందికి,ఓటర్లకు సరైన భద్రత కల్పిచడం బాధ్యత అని తెలిపారు.ఎన్నికల కేంద్రాల వద్ద 100 మీటర్లలోపు అనుమతిలేని ఎలాంటి వారిని అనుమతించవద్దని తెలిపారు.ఓటర్లకు ఓటువేసేందుకు క్యూ పద్దతి కోసం బారికేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ అధికారి అనుమతి లేకుండా పోలీస్ సిబ్బంది ఎవరు పోలింగ్ బూత్‌లోకి వెళ్లకూడదన్నారు.పోలింగ్ కేం ద్రం వద్ద ఏదైనా సమస య వస్తే రూట్ ఆఫీసర్లకు,స్రై ్లకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని,ప్రతి పోలీస్ అధికారి వద్ద సంబంధిత అధికారుల నెంబర్లు ఉండాలన్నారు.రూట్ మొబైల్,స్రై ్లకింగ్ ఫోర్స్ సిబ్బంది విధులు చాలా బాధ ్యతతో కూడుకున్నదని ఈ విషయంలో తగు జాగ్రత్తగా వ్యవహరించా లన్నారు.ఎన్నికల్లో ఘర్షణకు పాల్పడే వ ్యక్తుల పట్ల జాగ్రత్తతో వ్యవహరించి వారిని అదుపులోకి వెంటనే తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నియోజక వర్గ డిఎస్‌పి, సిఐలు, ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, పారామిలటరీ, పోలీస్ సిబ ్బంది పాల్గొన్నారు.





# ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలి

### రిటర్నింగ్ అధికారి జగదీశ్వరరెడ్డి

**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త**

గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించబోతున్న సిబ్బంది శిక్షణలో తీసుకున్న విధం గా తమ విధులను సమర్ధవంతంగా,జాగ్రత్తగా కట్టుదిట్టంగా ప్రశాంతంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి జగదీశ్వరరెడ్డి అనా ్నరు. బుధవారం వ్యవసా య గోదాంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసి మాట్లాడుతూ నియోజకవర ్గంలో 27 రూట్లను సిద్ధం చేసి పోలింగ్ సిబ ్బందిని వారి విధులను నిర్వహించే ప్రదేశాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం 55 బస్సులను,35 ఇతర వాహనాలను సిద్ధంగా ఉంచామని, సామాగ్రి తీసుకున్న వారిని ఆయా ప్రదేశాలకు తరలివెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని నేరేడుచర్లలో 43 పోలింగ్ కేంద్రాలను,పాలకీడులో 27 పోలింగ్‌కేంద్రాలు, మఠంపల్లిలో 45పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే మేళ్లచెరువులో 42 పోలింగ్ కేంద్రాలు,చింతలపాలెంలో 36,గరిడేపల్లిలో 57,హుజూర్‌నగర్‌లో 58చోట్ల నియోజకవర్గం మొత్తంగా 308 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేశామన్నారు. 172 చోట్ల వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని, 91 ప్రాంతాలు సమస్యాత్మక ప్రాంతాలుగా ఉన్నాయన్నారు.369మంది ఈవోలు, 369 ఏపివోలు,738 మంది ఓపివోలు,ఇతర సిబ్బంది ఎన్నికల్లో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన 770 బియు యూనిట్స్, 365 సియు యూనిట్ ్స,431 వివిప్యాడ్స్‌లు ఎన్నికల్లో ఉపయోగించేందుకు సిబ్బందికి వాటిని అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి అధికారి,సిబ్బంది తమ విధులను నిజాయితీగా, నిస్పక్షపాతంగా బాధ్యతలను నిర్వహించాలని తెలిపారు.ఎన్నికల మిషన్ ్స పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులకు తెలిపి వేరే మిషన్ ్సను తీసుకొని నిర్ధేశించిన విధంగా ఎన్నికలు పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది



**త్రిపురారం,29నవంబర్,ప్రభాతవార్త:**

సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30న(గురువారం) జరుగనున్న ఎన్నికల్లో భాగంగా మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలలో 889మంది ఓటర్లు గల త్రిపురారం గ్రామపంచాయతీ కార్యాలయంలో 269 పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేక కేటగిరీ కేంద్రం(మహిళ) పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. సవరించిన ఓటర్ల జాబితాను అనుసరించి మండలంలోని 38,559 మంది ఓటర్లకు గాను ప్రత్యేక కేటగిరి, పోస్టల్ బ్యాలెట్లు మినహాయించుకుని మిగిలిన ఓటర్లందరూ ఆయా పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7గంటలనుండి సాయంత్రం 5గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు అధికారులు తెలిపారు.పోలింగ్ పర్యవేక్షణ నిమిత్తం ప్రత్యేక పోలీస్ బలగాలతోపాటు స్థానిక పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనలతో పాటు ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి అల్పాహారం,భోజన వసతిని పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో మద్యాహ్న భోజన నిర్వహణ ఏజెన్సీలకు అప్పగించారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

# ఎన్నికల విధులను అప్రమత్తంగా నిర్వహించాలి



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కేంద్ర బలగాలు ఎన్నికల విధులను అప్రమత్తంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సూచించారు. మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ గోడౌన్‌లలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలోని బలగాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్థానిక పోలీసులకు తమ సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. పోలింగ్ అధికారుల అనుమతి లేకుండా బూతులలోనికి వెళ్ళవద్దని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఏర్పడినట్లయితే మొబైల్ స్ట్రైకింగ్ విభాగాలకు తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఎవరిని సంచరించకుండా పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి పార్టీలకు చెందిన జెండాలు, ప్లకార్డులు ఉండకుండా పరిశీలించాలన్నారు. విధులలో ఉన్న స్ట్రైకింగ్ రూట్ మొబైల్ టీంలో స్థానిక సీఐ, ఎస్‌ఐలతో అనుబంధంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు.

# నిర్భయంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అర్‌వి కర్ణన్

**మిర్యాలగూడ, నవంబర్ 29 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్యాన్ని ప్రతిభింబించే సుపరిపాలన కొరకు తమ ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియలో భాగంగా నిర్వహించే ఎన్నికల్లో ఓటర్లలందరు తమ ఓటుహక్కును స్వేచ్ఛాగా, నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అర్‌వి కర్ణన్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలోని అన్ని రూట్ల కౌంటర్లను పరిశీలించిన అనంతరం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి సామాగ్రి అంతా సమగ్రంగా స్వీకరించారా?లేదా అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు చేస్తున్న ఏర్పాట్లను పర్యవేక్షించాలని రిటర్నింగ్ అధికారి బి.చెన్నయ్యను కోరారు. జిల్లా వ్యాప్తంగా 526 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సాయుధబలగాల పర్యవేక్షణలో పకడ్భందీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో 14వేల మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30న ఉదయం 7గటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించే ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అయన వెంట నోడల్ అధికారి వెంకటరమణ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి హరిబాబు, జమీలొద్దీన్, జవహర్‌లాల్ తదితరులున్నారు.



# పూర్తయిన ఎన్నికల ఏర్పాట్లు

### పోలింగ్ బూతులకు చేరుకున్న అధికారులు

### మండలంలో 33 వేలకు పైగా ఓటర్లు

పెన్‌పహాడ్, నవంబర్ 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా నేడు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తయినట్లు మండల తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 40 బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా మండలంలోని 29 గ్రామపంచాయితీలకు గాను 3340 కు పైగా ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోన్నున్నారని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పిఓ, ఏపీఓ ఇరువురు క్లర్కులు, మండలానికి సెక్యూటోరియల్, ఇంజనీరింగ్, అధికారులు పాల్గొంటారని ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి 8, 9, 10 రూట్లతో పాటు మరో నాగులు రూట్లల్లో మండల విస్తీర్ణం కలిగి ఉందన్నారు. మండల కేంద్రంలోని 145 బూత్ పిఓ సునీల్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ప్రతి ఒక్కరు తమ వెంట ఆదార్ కార్డు లాంటి ప్రభుత్వ గుర్తింపు పొందిన పోటో కలిగిన కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అదికారులు పాల్గొన్నారు.



# పోలింగ్‌కు సర్వం సిద్ధం

**తిరుమలగిరి 29 ప్రభాతవార్త**

నేడు పోలింగ్ నిర్వహణ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. తిరుమలగిరి మండలంలో 16 గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీలో కలిపి 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణ కోసం కేటాయించిన పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం 4 గంటలకే పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలతో చేరుకున్నారు. తిరుమలగిరి మండలంలో 32,333 మంది ఓటర్లు ఉండగా పురుషులు 16216 మంది, మహిళలు 16117 మంది ఓటర్లు ఓట్లు వేయనున్నారు. ఓటర్లు ఓట్లు వేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటు ప్రక్రియ నిర్వహించడానికి 40 పోలింగ్ కేంద్రాల్లో 200 మంది పోలింగ్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారు.



# తాటికొండ రామనర్సింహారెడ్డికి కన్నీటి వీడ్కోలు

**- పార్థీవ దేహానికి నివాళులర్పించిన మంత్రి జగదీశ్‌రెడ్డి,ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణానికి చెందిన రాజకీయ కురువృద్ధుడు,తొలి ఎంపిపి తాటికొండ రాంనర్సింహారెడ్డి తన 99ఏళ్ల వయసులో మంగళవారం సాయంత్రం స్వర్గస్తులైన విషయం విదితమే.పాత నేరేడుచర్లలోని ఆయన స్వగృహం నుండి బుధవారం నిర్వహించిన అంతిమయాత్రలో జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,సిపిఎం పార్టీ అభ్యర్థి మల్లు లక్ష్మి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుపారేపల్లి శేఖర్‌రావు,కొలిశెట్టి యాదగిరిరావు,సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్‌రావు, ధూళిపాల ధనుంజయనాయుడు,కంబాల శ్రీనివాస్‌లు పాల్గొని రామనర్సింహారెడ్డి భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల ప్రజలకు రాజకీయ ఓనమాలు దిద్దింది తాటికొండ రాంనర్సింహారెడికే దకు ్కతుందన్నారు.నేరేడుచర్ల తొలి ఎంపిపిగా పనిచేసి వివిధ పార్టీల్లో, వివిధ హోదాల్లో ఆ పార్టీల అభివృద్ధికి చేసిన కృషి



మరువలేనిదన్నారు.90 ఏళ్లపై చిలుకు వయసులో నేరేడుచర్ల మార్కెట్‌కమిటి చైర మ్న్‌గా సమర్ధవంతమైన సేవలు అందించారని

## నేటి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎని న్నకల్లో భాగంగా ఈనెల 30న జరిగే పోలింగ్‌కు నేరేడుచర్ల మండలం, పట్టణంలోని అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలం, పట్టణంలోని 26కేంద్రాల్లో 43 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.ఈ బూత్‌లలో శాంతి భద్రతల పర్యవేక్షణకు ఒక సిఐ,ఇద్దరు ఎస్‌ఐలు, 8 మంది ఏఎస్‌ఐలు,21 మంది పోలీస్ కానిస్టేబుల్స్,35మంది హోంగార్డు లను నియమించారు. మండలంలోని మేడారం, కల్లూరు, పెంచికల్ దిన్న, దిర్శించర్ల గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని, ఈ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆర్మ్‌డ్‌మూడు సెక్షన్ల సిబ్బందిని నియమించినట్లు ఎన్నికల



సందర్భంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,5గురికి మించి ఎక్కడా గుమిగూడవద్దని ఎస్‌ఐ పరమేష్ తెలిపారు.ఎన్నికల సందర్భంగాఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతి భద్రతల పర్యవేక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

# నేటి అసెంబ్లీ ఎన్నికలకు రాజాపేటలో సర్వం సిద్ధం

*రాజాపేట ప్రభాతవార్త:*

ఆలేరు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం సందర్భంగా బుధవారం ఆలేరు అసెంబ్లీ పరిధిలోని రాజాపేట మండలంలో అన్ని గ్రామాలలో బుధవారం పూర్తి ఏర్పాట్లు చేశారు. మొత్తం 40 బూతులను ఏర్పాటు చేసి ఓటర్లు ఓటు వేసేందుకు అన్ని సదుపాయాలు కల్పించారు. ఓటర్ స్లిప్‌తో పాటు ఎన్నికల సంఘం ప్రకటించిన ఏదైనా ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని కోరారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలు మధిర గ్రామాలలో మొత్తం 29,364 ఓట్లు ఉండగా పురుషులు 14,653, మహిళలు 14,711 ఓట్లు



ఉన్నాయి. గురువారం ఉదయం పోలింగ్ ప్రారంభం అవుతుంది. మండలంలో నాలుగు సమస్యాత్మక, ఏడు సెమీ క్రిటికల్ గ్రామాలు ఉండగా ప్రత్యేక పోలీసు బందోబస్తు పోలింగ్ కేంద్రాలకు చేరుకుంది. కాగా ఎన్నికల్లో 21 మంది పోటీ చేస్తుండగా నలుగురు అభ్యర్థులు రాజాపేట మండలం నుండి పోటీలో ఉన్నారు. వారితోపాటు మాజీ మంత్రి మోత్కూపల్లి నర్సింలు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్‌కుమార్, పలువురు ప్రముఖులు, వారి గ్రామాలలో ఓటును వినియోగించుకోనున్నారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*



మండలంలో 23 గ్రామపంచాయతీల్లో గురువారం పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. మండలంఓలని 23 పంచాయతీల్లో మొత్తం 24,654 ఓటర్లు ఉండగా 34 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం చేరుకొని ప్రజలు ఓట్లు వేసేలా ఏర్పాట్లను పూర్తి చేశారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌ఐ డి.నాగరాజు భద్రత చర్యలు తీసుకున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామినిత్యకళ్యాణంను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్,అర్చకులు రామాచార్య లు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దాత నాల్ల శేఖర్ పద్మ దంపతులకు సత్కారం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలోని మహిమగల, అతి పురాతన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దాత నాళ్ల శేఖర్ పద్మ దంపతులకు సత్కరించి పలువురు అభినందించారు. ఆలయంలో విశేష పూజలు, భక్తుల సంఖ్య పెరిగేందుకు వారిని ప్రోత్సహిస్తూ ప్రత్యేక బహుమతులు పూజా నిర్వహ ణకు అవసరమైన సామాగ్రిని అందిస్తూ నాళ్ల శేఖర్ పద్మ దంపతులు పాల్గొనడం సంతోషంగా ఉందని, పాల్గొన్న భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ బల దామోదర్, నమిల బాలకృష్ణ, బీర్రు సుదర్శన్, ఎక్కలి దేవి సోమరాజు, కోనూరు బిక్షపతి, బీర్రు శ్రీనివాసులు, పెంట వెంకటేశం, నంగునూరు రాజు, పుల్లూరు శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, నాళ్ళ శేఖర్, పబ్బోజు రాధమ్మ, భాగ్యలక్ష్మి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక దీపోత్సవం

*మేళ్లచెరువు నవంబర్ 29 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపో త్సవం, రుద్రాభిషేకములు, రుద్రహోమములు, అకాశ దీపోత్సవములు, పంచా మృతాభిషేకములు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో కార్తీక మాసోత్సవాలు, కార్తీక అభిషేకములు, అర్చనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భాను కిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, ప్రసాదాచార్యులు,మోహన కృష్ణ మాచార్యులు, వెంకటప్రసాదాచార్యులు,వాసు దేవాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

*మోటకొండూర్,నవంబర్ 29, ప్రభాతవార్త:*

నేడు ఆలేరు అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో 29 భూతులలో 20263 మంది ఓటర్ల ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అందులో పురుషులు, 10232 కాగా, స్త్రీలు 10031, మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ సారి ఎన్నికలలో యువత అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కనిపిస్తుంది. మండల స్థాయి పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయాధికారులు ఎన్నికలు సజావుగా జరగాలని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా భద్రత చర్యలు చేపట్టారు. బుధవారం సాయంత్రం వరకు గ్రామాలలో పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం.. నేడే పోలింగ్

**- పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది**

*చింతలపాలెం నవంబర్ 29 ప్రభాతవార్త*



రాష్ట్రంలో నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.ఈ నేపద్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఎని న్నకల సిబ ్బంది సామాగ్రితోపాటు పోలింగ్ బూత్‌లకు చేరుకున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులు సిబ్బంది తో పాటు కేంద్ర బలగాలను కూడా రంగంలోకి దించారు. మండలంలో 16 గ్రామపంచాయితీలకుగాను 36 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.మండలంలో మొత్తం ఓటర్లు 26,012 ఉండగా ఇందులో పురుషులు 12,801 మంది,స్త్రీలు 13,211 మంది ఉన్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

**- నియోజకవర్గంలో 239 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**
**- 717 మంది సిబ్బంది నియామకం**
**- సామాగ్రితో కేంద్రాలకు తరలిన సిబ్బంది**
**- సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా**

పరకాల- ప్రభాతవార్త:

నేడు జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గానికి ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోలింగ్ సామాగ్రిని బుదవారం ఎనుమాముల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద పంపిణీ చేశారు. పోలింగ్ సంద ర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు....

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పరకాల నియోజక వర్గంలోని అధికారులు సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని బుధవారం అందజేశారు. నియోజక వర్గంలో రూట్‌ల వారిగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు సామాగ్రిని వాహనాల్లో తరలించారు.



### నియోజకవర్గంలో 239 పోలింగ్ కేంద్రాలు...

నియోజకవర్గంలో 239మంది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకు గాను 717కు పైగా పోలింగ్ సిబ్బందిని నియమించారు. మొత్తం 22 రూట్‌లుగా విభజించారు. 239 మంది సెక్టోరియల్ అధికారులు, 239మంది పోలింగ్ అధికారులు, 239మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 478మంది ఓపిఓలతో పాటు మరో 15 శాతం అదనపు సిబ్బందిని నియ మించి నట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలి పారు. వీరితో పాటు 22మంది వెట్‌కాస్టింగ్ సిబ్బందిని నియమించారు. ఎనుమాముల మార్కెట్ లోని ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్ నుంచి సిబ్బందిని, ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లతో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. సిబ్బందికి భోజన వసతిని ఏర్పాటు చేసి వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు సాయంత్రం తరలించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి పీఎస్ కంట్రోల్ యూనిట్ 1, బ్యాలెట్ యూనిట్1, వీవీప్యాట్ ఒకటి చొప్పున పోలింగ్ సిబ్బందికి అందజేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఐదు మందిని సిబ్బందిని నియమించినట్లు ఆర్వో శ్రీనివాస్ తెలిపారు.

### పటిష్టబందోబస్తు....

ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. నియోజక వర్గంలో 239మంది పోలింగ్ కేంద్రాలకు గాను 400 మందికి పైగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇందుకు గాను ఇద్దరు ఏసిపిలు, 4గురు సీఐలు, 13మంది ఎస్ఐలు 444 మంది పోలీస్ సిబ్బంది, 225 కేంద్ర బలగాల సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందుకు 22 రూట్లు ఏర్పాటు చేసి 239మంది పోలింగ్ కేంద్రాల్లో 58 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆ కేంద్రాల వద్ద 7గురి చొప్పున పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.



# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి

**-కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**
**-భూపాలపల్లి అసెంబ్లీ పరిధిలో 317పోలీంగ్ కేంద్రాల్లో పోలీంగ్ నిర్వహణ**
**-పోలీంగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి**
**-ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**-సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు**
**-డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలీంగ్ సామాగ్రి పంపిణీ సమయంలో అప్రమత్తంగా ఉండాలి**
**-భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**






ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలీంగ్ ప్రశాంత వాతా వరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా కలిసి భూపాలపల్లి స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలీంగ్ సిబ్బందికి పోలీంగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలీంగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలీంగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు రిజర్వు పోలీంగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలీంగ్ సిబ్బంది ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాత్రికేయులతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 317పోలీంగ్ కేంద్రాలను 29సెక్టార్‌లుగా విభ జించామని అన్నారు. మన వద్ద 25% అద నంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40%అదనంగా వివిప్యాట్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. పోలీంగ్ కేంద్రాల వారీగా కేటా యించిన ఈవిఎం యంత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సెక్టార్ అధికారి వద్ద 2బ్యాలెట్ యూనిట్లను, 2కంట్రోల్ యూ నిట్లు, 4వివిప్యాట్‌లను రిజర్వ్ కేటా యించడం జరిగిందని, మాక్పోల్ సమ యంలో లేదా పోలీంగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎం యంత్రాలు మోరాయిస్తే వెంటనే సెక్టార్ బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ఉదయం సమయంలో ఫ్రెష్ అయ్యేందుకు టూత్ పేస్ట్, సబ్బులతో పాటు పని ఒత్తిడికి గురి కాకుండా మధ్యలో రిఫ్రెష్ అయ్యేందుకు వీలుగా ఆలు, టమాటా చిప్స్‌లు, సాల్ట్ బిస్కెట్స్ లాంటి స్నాక్స్ వారికి పంపిణీ చేయడం జరిగిందనీ తెలిపారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నేడు జరిగే పోలీంగ్‌లో పాల్గొనేందుకు పోలీంగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియో గించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలీంగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం ప్రతి పోలీంగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోనే పోలీంగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్మాత్మక పోలీంగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలోని అధిక పోలీంగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలీంగ్ శాతం నమోద వుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్య త్తును నిర్దేశి స్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల పరిశీల కులు, సంబ ంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సామాగ్రి పంపిణీ



మహబూబాబాద్,నవంబర్29,ప్రభాతవార్త

ఈ నెల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో బుధవారం జిల్లా ఎన్నికల సామాగ్రిని ఆయా పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక రిటర్నింగ్ అధికారి అలివేలుతో కలసి పరిశీలించి పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో టెక్నికల్ సమస్యలు ఏమైనా తలెత్తినా వెంటనే సంబందిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఉదయం మాక్‌పోలింగ్ నిర్వహించి అంతా సరిచూసుకున్నాక 7గంటల నుండి పోలింగ్‌ను మొదలు పెట్టాలన్నారు. సాయంత్రం 5గంటల వరకే పోలింగ్ జరుగనుందన్నారు. ఆయన వెంట ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఓటరుస్లిప్ అందనివారు ఓటర్‌హెల్ప్‌లైన్ ద్వారా ఓటు వినియోగించుకోవాలి

మహబూబాబాద్,నవంబర్29,ప్రభాతవార్త

ఓటరు సమాచార స్లిప్ అందని వారు ఓటరు హెల్ప్‌లైన్ పోర్టల్ ద్వారా చూసుకొని ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదేవిధంగా ఓటరు గుర్తింపు కార్డు లేనివారు ప్రభుత్వం గుర్తించి ఆధార్, జాతీయ గ్రామీణ ఉపాధిహామి జాబ్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఆరోగ్యభీమా కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్, పాన్‌కార్డు, ఆర్.జి.ఐ జారీ చేసిన స్మార్ట్‌కార్డు, పాస్‌పోర్టు, పెన్షన్ దృవీకరణపత్రం, ఉద్యోగులకు జారీ చేసిన ఉద్యోగుల గుర్తింపు కార్డు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు జారీ చేసే కార్డు, దివ్యాంగులకు జారీచేసిన కార్డ్‌లలో ఏదైనా ఒకటి వెంట తీసుకొని ఓటుహక్కు వినియోగించుకొవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును విదిగా ఉపయోగించుకోవాలని కోరారు.

# కార్తీక మాసంలో అన్నదానం పుణ్యకార్యం

**-ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు**



పరకాల, నవంబర్ 29, ప్రభాతవార్త

కార్తీక మాసంలో శివాలయాలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్యకార్యం అని భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆలయంలో టిఆర్ఎస్ పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి వెంకటేశ్వర్లు, దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తిక మాసంలో శివాలయాల వద్ద స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడ చాలా మంచి పుణ్యకార్యమన ఆయన అన్నారు. అంతకుముందు కళావతి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, భక్తులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 29:**

నేడు నిర్వహించే నాగార్జునసాగర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. బుధవారం హాలియాలోని ఐటీఐ కళాశాలలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను అయన ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు ఐటీఐ కళాశాలల్లో స్ట్రాంగ్ రూం, ఎన్నికల సామాగ్రిని పరిశీలించడంతో పాటు ఈవీఎంలు, వీవీ ప్యాడ్ల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహాకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.

**డీఅర్‌సీ కేంద్రాల నుంచి పోలింగ్ స్టేషన్లకు:**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణంలోని ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన డీఅర్‌సీ( డిస్ట్రిబ్యూషన్ సెంటర్) నుంచి బ్యాలెట్ బాక్సులు, సిరా, స్వస్టిక్ స్టాంపులతో పాటు ఎన్నికల సామాగ్రితో సిబ్బంది వారికి కేటాయించిన వాహనాల్లో అయా మండలాలకు బుదవారం బయలుదేరారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మొత్తం 2,33412 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళా ఓటర్లు 1,18,640 మంది పురుషులు, 1,14,752 మంది , 20 మంది జెండర్స్ ఉండగా సాగర్ నియోజకవర్గంలో 299 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. నియోజకవర్గం పరిధిలో 32 సెక్టార్ రూట్లను ఏర్పాటు చేయడంతో పాటు 234 పోలింగ్ ప్రదేశాల్లో 299 పోలింగ్ కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. ఇందులో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 74 ఉండగా మహిళా పోలింగ్ కేంద్రాలు ఐదు, మోడల్ పోలింగ్ కేంద్రాలు ఐదు, దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఒకటి, యూత్ పోలింగ్ కేంద్రం ఒకటి, వెట్కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు 161 ఉన్నాయి. ఇందుకు గాను స్టేజ్-1, స్టేజ్-2, పీవో, ఏపీవో, ఓపీవోలతో పాటు సుమారు 2800 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు.





# పోలింగ్‌కు సర్వం సిద్ధం



**వాహనాలకు జీపీఎస్**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా**

**జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు**

**5772 మంది పోలింగ్ సిబ్బంది నియామకం**

**ప్రభాతవార్త, సూర్యాపేట**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నేడు పోలింగ్ నిర్వహణకు అధికారులు సర ్వం సిద్ధం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా ఉంచారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ఏర్పాటు చేశారు. జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి పటిష్టంగా ఎన్నికల నిర్వహణకు భద్రతను కల్పించినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. హుజూర్‌నగర్‌కు 29 రూట్లు ఏర్పాటు చేసి 269 వాహనాల్లో పోలింగ్ మెటీరియల్, సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. కోదాడ నియోజకవర్గంలో 25 రూట్లు ఏర్పాటు చేసి 277 వాహనాల్లో మెటీరియల్, సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. సూర్యాపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 24 రూట్లలో 238 వాహనాలను ఏర్పాటు చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 34 రూట్లు ఏరా ్పటు చేసి 292 వాహనాల్లో సిబ్బంది, మెటీరియల్‌ను పోలింగ్ కేంద్రాలకు తరలించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు 1076 వాహనాలను ఏర్పాటు చేసి సకాలంలో సిబ్బందిని, మెటీరియల్‌ను భారీ బందోబస్తు మధ్య పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకున్నారు. అదే విధంగా జిల్లాలో పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు 4804 మందితో పాటు 903 మందిని రిజర్వ్‌లో ఉంచారు. పోలింగ్ విధులను నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 5772 మందిని నియమించారు. 1201 పోలింగ్ కేంద్రాలకు 2979 బియులు, 1508 సియులు, వివిప్యాట్స్ 1695 కేటాయించారు. జిల్లాలోని అర్హులైన 16739 మంది వికలాంగులకు 1201 పోలింగ్ కేంద్రాల్లో 728 ప్రాంతాల్లో 708 వీల్‌చైర్స్ అందుబాటులో ఉంచారు. 728 మంది వాలంటీర్లను నియమించి సేవలందించనున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో 173 పోలింగ్ కేంద్రాల్లో రిజర్వ్‌తో పాటు 199 మంది సిబ్బందిని నియమించి గట్టి నిఘా ఉంచారు. ప్రతి వాహనానికి, సెక్టార్ అధికారుల వాహనాలకు కూడా జీపీఎస్ సిస్టమ్ అనుసంధానం చేశారు. నియోజకవర్గాలతో పాటు జిల్లా స్థాయిలో కూడా పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలో 3500 మంది పోలీస్ బృందాల ఏర్పాటుతో పాటు పోలింగ్, కౌంటింగ్‌కు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల విధులకు వెళ్లే సిబ్బందితో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడి మెటీరియల్‌ను పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రానికి సిబ్బంది, మెటీరియల్‌ను పంపించారు. హైద్రాబాద్ నుండి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోలింగ్ అనంతరం జిల్లా పరిధిలో ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణించడంతో పాటు హైద్రాబాద్‌కు వెళ్లే సిబ్బందికి ఎ ా ద . ా ం ి ణ చార్జీతో ప్రయాణించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.



సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు బాలకిషన్ ముండా పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని, ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలన్నారు. అదే విధంగా జిల్లాలో పోలింగ్ సరళికై ఓటర్ టర్నవుట్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లో ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. నాలుగు నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియను ప్రతి రెండు గంటలకొకసారి తెలుసుకునేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెంకట్రావ్ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 - 200 మీటర్ల దూరంలో ఎవరూ సంచరించకుండా, గుమిగూడకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యంతో పాటు తాగు నీటి సౌకర్యాన్ని కూడా కల్పించారు. బుధవారం ఉదయం నుండే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్‌కు సంబంధించిన సామాగ్రిని పంపిణీ చేసి సకాలంలో సిబ్బందిని కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. ఆయా గ్రామాల్లో అదనపు పోలీస్ బలగాలను కూడా నియమించారు. ఎలాంటి అవాంఛనీయలు సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి నిఘా నీడలో పోలింగ్ జరిగేలా పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు.



## ఎన్నికలకు సర్వం సిద్ధం



**బీబీనగర్, నవంబర్ 29 ప్రభాతవార్త**

భువనగిరి నియోజవకర్గ అసెంబ్లీ ఎన్నికల్లో భాగాంగా బీబీనగర్ మండలంలో ఎన్నికల నిర్వాహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ శ్రీధర్ తెలిపారు. మండలంలో మొత్తం 41268 ఓట్లు ఉండగా పురుషులు 23623, స్త్రీలు 20645 మంది ఓట్లు ఉండగా వీరి కోసం 46 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నాం సమయంలోపే ఆయా కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది సామాగ్రితో కలిసి చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## పోలింగ్ ఏర్పాట్లు పూర్తి




**చండూరు, 29నవంబర్, ప్రభాతవార్త:**

ఈ నెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో మొత్తం 2,52,648 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. దామోదర్‌రావు తెలిపారు. నియోజవకర్గంలో మొత్తం 307పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, అందులో 5మహిళా పోలింగ్ కేంద్రాలు, 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు,1 యూత్ పోలింగ్ కేంద్రం,1 వికలాంగులకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు, నియోజకవర్గాన్ని 30రూట్లుగా విభజించి ఒక్కో రూట్‌కు ఇద్దరు సెక్టార్ అధికారులను నియమించామన్నారు. ఈ ఎన్నికల్లో 307మంది పోలింగ్ అధికారులు , 307మంది అదనపు పోలింగ్ అధికారులు , 614మంది ఓపిఓలు, వీరితో పాటు 71మంది అధికారులు సూక్ష్మపరిశీలకులుగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు. 55 సమస్యాత్మక కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇద్దరు డిఎస్పీలు, ఆరుగురు సిఐలు,10మంది ఎస్ఐలు, 150మంది పోలీస్ సిబ్బందితోపాటు 700మంది పారామిలటరీ పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**కొండమల్లేపల్లి 29 ప్రభాతవార్త**



మండలంలోని మూడు సమస్యాత్మక కేంద్రాలు గుమ్మడవల్లి, కొర్రోన్ తండా, వద్యా తండాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని అలాంటి కేంద్రాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ప్రజలు ఒక్కొక్కరుగా వచ్చి పోలింగ్ స్టేషన్‌లో క్యూలైన్ పాటించి మీ ఓటును సద్వినియోగం చేసుకోగలరని పోలింగ్ స్టేషన్ల వద్ద ఎటువంటి గొడవలు గాని వాదనలు గాని చేయవద్దని అన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని ఎవరైన పాల్పడ్డ ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీకుంటామని కేసులు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.